శ్రీ రామ చంద్ర మిషన్®

India ECHOES
ONE WORLD ONE HUMANITY
For Private Circulation Only

పాఠకులందరకూ నూతన సంవత్సరము అభివృద్ధిదాయకముగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఎఖోస్ న్యూస్‌లెటర్స్ అన్నీ ఇకపై ఒకే రీతిగా ఉండే విధంగా రూపొందించడం జరిగింది.

**ఈ సంచికలోని అంశాలు**


మాస్టర్‌గారి పర్యటనలు . . . . . . . . . . . . . . . . . . . . . . పేజి 1-4
ప్రకటనలు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . పేజి 5
జోనల్ కార్యక్రమములు . . . . . . . . . . . . . . . . . . . . . . పేజి 6-10
సెంటర్ ఆఫ్ లైట్. . . . . . . . . . . . . . . . . . . . . . . . . పేజి 11






## మాస్టర్‌గారి పర్యటనలు

దక్షిణ తమిళనాడు తంజావూరుకు 45 కి.మీ. దూరంలోని **తురైయూర్** అనే చిన్న పట్టణము, 2001లో ఇద్దరు అభ్యాసీలతో ప్రారంభమై ఇప్పుడు సుమారు 150 మంది అభ్యాసీలతో త్వరితగతిన పురోగతికి తార్కాణమై నిలిచింది. ఈ అభివృద్ధితో ఆశ్రమ ఆవశ్యకతను గుర్తించి ఒక ఎకరం భూమిని కొనుగోలు చేయడమైనది.

అక్టోబర్ 25వ తేదీన మాస్టర్‌గారు ఈ సెంటర్‌కు మొదటిసారిగా విచ్చేసినపుడు అభ్యాసీలు అమితానందభరితమైన వాతావరణాన్ని అనుభూతి చెందారు. మాస్టర్ సత్సంగము నిర్వహించగా దాదాపు 850 మంది అభ్యాసీలు హాజరయ్యారు. తదుపరి వారు తమిళంలో ప్రసంగించారు. కులానికి, మతానికి అనావశ్యకమైన ఆచార వ్యవహారాలకు అతీతంగా ఎదగవలసిన ఆవశ్యకతను, మనలో అంతర్గత మైన మార్పు తీసుకురావడం గూర్చి మరియు అది బాహ్యపరమైన చర్యలతో ఏకీభవించే విధంగా ఉండాలని, ఆ విధంగా ఉండడం వలన మిషన్ దిశగా ఇతరులను అది ప్రభావితం చేస్తుందని అన్నారు.

నిర్మాణ ప్రారంభానికి ముందుగానే మాస్టర్ భవిష్యత్‌లో ఆశ్రమం యొక్క సంభావ్యతాపూర్వకమైన విస్తరణగూర్చి చర్చించారు. వర్తమానానికే మన దృష్టి పరిమితమై ఉండగా, అందుకతీతంగా వారు వర్తమానంలో భవిష్యత్తు కొరకే పునాది వేస్తూ, సుదూర భవిష్యత్తు వరకూ వారి దృష్టి వ్యాపించి ఉంటుందన్న సంగతి ప్రస్ఫుటమౌతుంది.

**సిలిగురి మరియు గాంగ్‌టక్**

మాస్టర్ నవంబర్ 2వ తేదీన కోల్‌కతా నుండి బగ్‌డోగ్రాకు పయనమై వెళ్ళారు. అధిక సంఖ్యలోని అభ్యాసీలు వారికి హార్దిక స్వాగతం పలికారు. విమానాశ్రయం నుండి ఒక గంట వ్యవధి దూరంలో కొత్తగా తీసుకున్న మిషన్ ఆస్తిని సందర్శించి, తదుపరి సిలిగురిలోకి ఒక హోటల్ సమావేశపు గదిలో సాయంత్రం గం.5-30 ని॥లకు సత్సంగం నిర్వహించారు.



మరుసటి ఉదయం సత్సంగము గం.7-00 నిర్దేశించినప్పటికీ గం.6-30 కన్నా ముందుగానే మాస్టర్ ధ్యానమందిరానికి చేరుకుని, అభ్యాసీల రాకకై వేచి చూడ సాగారు. తీస్తానది పొడవునా రమ్యమైన మార్గం గుండా గాంగ్‌టక్ చేరడానికి సిలిగురి నుండి ఉదయం గం.9-00లకు ప్రయాణమైనారు. దాదాపు మధ్యాహ్నాని కల్లా సిక్కిం సరిహద్దులలోని రాంగ్‌పోలోని రాష్ట్ర అతిథిగృహానికి చేరగా, సంప్రదాయకమైన రీతిలో వారికి అక్కడ స్వాగతం పలికారు. తరువాత ఒక గంట ప్రయాణం చేసి రిసార్ట్‌కు చేరుకున్నారు. మాస్టర్ దాని సంప్రదాయక నిర్మాణ శైలిని, చుట్టూ వ్యాపించిన సహజసిద్ధమైన పరిసరాలను ప్రశంసించారు. స్థానిక అభ్యాసీలు వారిని ఆదరించగా వారు విశాల ప్రాంగణంలో ఎండలో కూర్చుని ఎంతగానో ఆనందించారు. సిక్కింలో ఉండడాన్ని వారు ఆనందిస్తున్నారని చూసేవారికి తెలియడమే కాక ఈ విషయాన్ని వారు పలుమార్లు తెలియచేసారు.

ఒక ముఖాముఖీ కార్యక్రమంలో "ప్రజలు మిషన్‌లో చేరుతుంటారు కానీ తరచూ వెంటనే వదలిపెడుతుంటారు" అని ఎవరో అనగా మాస్టర్ "ప్రజలు వస్తుంటారు, వెళుతుంటారు, కానీ వారు ఒకసారి ఇక్కడకు రాగానే వారెక్కడికి వెళుతున్నారో చూడడం అనేది నా బాధ్యత" అని చెప్పారు.

సాయంత్రపు సత్సంగమునకు ముందుగా అక్కడ ఉన్న వారందరినీ "మీరందరూ సిద్ధమేనా?" అని అడిగారు. ఈ ప్రశ్న సిక్కింలోని మాస్టర్ బసకై నేపథ్యాన్ని నిర్దేశించింది. రాత్రి భోజనానంతరం బాబూజీ మహరాజ్‌తో వారి సంభాషణల లోని కొన్ని ఆణిముత్యాలను అందరితో పంచుకున్నారు.

నాలుగవరోజు ఉదయం గం.7-00 సత్సంగంతో ప్రారంభమైనది. ఆ సాయంత్రం స్వల్ప సాంస్కృతిక కార్యక్రమముల అనంతరం వారు అభ్యాసీలతో కలిసి చలిమంట వద్ద కూర్చుని కొన్ని జానపద కథలను కూడా విశదీకరించారు.

సిలిగురి



రాంగ్‌పో



గాంగ్‌టక్



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

వారు సిక్కిం అభ్యాసీలకు విందు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శ్రీ రామ చంద్రుని మరియు కేవత్ (పడవవాని) వాని కథను చెబుతూ, "మీరు మన శరీరానికి ఆహారాన్ని సమకూర్చిన విధంగానే మీ ఆత్మలకు కావలసిన ఆహారాన్ని పొందాలని నేను ప్రార్థిస్తాను" అని అన్నారు.

నవంబరు 5వ తేదీ మాస్టర్ స్థానిక మార్కెట్‌కు వెళ్ళి క్రెస్ట్ లైబ్రరీ కొరకై కొన్ని పుస్తకాలను ఎంచారు. స్థానిక ప్రశిక్షకుని గృహం వద్ద సత్సంగం నిర్వహించి అభ్యాసీలతో కొంత సమయాన్ని గడిపారు. అది ఎంతో రమణీయమైన రోజై ప్రతీ ఒక్కరూ ఆనందంలో వారి దివ్యకృపతో మునిగితేలారు.

సత్సంగం తదుపరి మాస్టర్‌గారు మాట్లాడుతూ మానవులందరూ ఒక్కటేనని విస్పష్టీకరించారు. ప్రజల నడుమ ఏ విధమైన అడ్డుగోడలు ఉండరాదని అన్నారు. ఆధ్యాత్మికతలో తారతమ్యాలు ఉండవని, కేవలం సత్యతత్వము ఒక్కటే ఉంటుంది మరియు సకల జీవరాశులన్నింటి మూలం ఈ సత్యతత్వమేనని అన్నారు.

నవంబరు 6వ తేదీ, సిక్కింనుండి బయలుదేరి, సిలిగురి చేరుకుని ఆశ్రమస్థలం వద్ద ప్రకాశవంతమైన ఎండలో సత్సంగం నిర్వహించి అందరికీ ప్రసాదాన్ని పంచారు. మధ్యాహ్న భోజనానంతరం కోల్‌కతకు బయలుదేరారు.

## ఒరిస్సా

నవంబరు 15వ తేదీ, రోడ్డు మార్గం ద్వారా ఖరగ్‌పూర్ నుండి భువనేశ్వర్‌కు 350 కి.మీ. ప్రయాణం చేసారు. దాదాపు ఉదయం 11 గంటలకు వారి బృందం ఒరిస్సాలోని చిన్న సెంటర్ అయిన భద్రక్‌కు చేరుకున్నారు. భువనేశ్వర్‌కు బయలుదేరుటకు ముందుగా అక్కడ అభ్యాసీలను కలిసి, మధ్యాహ్న భోజనం తీసుకున్నారు.

మధ్యాహ్నం సుమారు గం.4-45 ని॥లకు, భువనేశ్వర్‌లోని హోటల్‌కు చేరుకున్నారు. భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ అభ్యాసీలు వారికి స్వాగతం పలికారు. అంగుల్ మరియు కటక్‌కు వారు విచ్చేసిన దాదాపు 22 సంవత్సరాల తరువాత భువనేశ్వర్‌కు మాస్టర్ రావటం ఇదే మొదటిసారి మరియు ఒరిస్సాకు రావడం ఇది రెండవసారి.

నవంబరు 16వ తేదీ (ఒరిస్సాలోని మొదట ఆశ్రమము) మాస్టర్ ఆశ్రమ స్థలానికి చేరుకున్నారు. దాదాపు 350 అభ్యాసీల నుండి ఆదరమైన స్వాగతాన్ని స్వీకరించారు. సత్సంగం తదుపరి మాస్టర్ మాట్లాడుతూ, "శంక (సందేహం) ఆత్మకు విషం లాంటిది. సందేహానికి తావులేని కొన్ని విషయాలు ఉన్నాయి. ఉదాహరణకు దైవం యొక్క అస్థిత్వం వంటివి. మరియు బాబూజీ అభ్యాసీలకై లేదా అభ్యాసీలుగా కాగోరేవారికై సమృద్ధమైన ఏర్పాట్లు చేసారు. పద్ధతిని పరిశీలించండి, మీ భవిష్య గురువును పరీక్షించండి మరియు సరైన వారిని కనుగొన్నావని నీవు సంతృప్తి చెందినపుడు మాత్రమే, ఉక్కు సంకెళ్ళతో నీతో వారిని బంధింపచేసుకో. ఎందుకంటే నీవు తెలివితక్కువతనంతో మరల వారినుండి తెంచుకుపోరాదని" అన్నారు.

నవంబరు 18వ తేదీ మాస్టర్ ధ్యానమందిరానికి గం.8-35 ని॥ల కల్లా చేరుకున్నారు. విస్పర్స్ 1, 2 భాగాలలోని బాబూజీ సందేశాలను గూర్చి వారు



మాట్లాడారు. ఈ సందేశాలు "శృతి" విభాగానికి చెందుతాయని వారన్నారు. ఎందుకంటే అవి ఒకరు బోధించినవి కాదు, రచించినవి లేదా ముద్రించినవి కాదు. అవి వచ్చినవి, స్వీకరించబడి రచించబడినవి. అందుకే అవి అత్యంత శ్రద్ధకు అర్హమైనవి. అంతేగాక మాస్టర్ చెబుతూ భవిష్యత్‌లో తప్పక ఉండేది, ఇప్పుడు ఉన్నది, ఇదివరలో ఉన్నది అయిన ఆత్మయొక్క స్వాతంత్ర్యమే స్వాతంత్ర్యమని, దీనిని మనము తప్పక గుర్తుంచు కోవాలని కూడా వారు చెప్పారు. ఆ స్వాతంత్ర్యాన్ని తప్పక పొందాలి ఎందుకంటే ఒక విధంగా ఆ ఆత్మ దురదృష్టవశాత్తు రక్తమాంసాదులతో నిండి ఈ శరీరంలో బందీ అయ్యి ఉన్నది కనుక.

అనంతరం వారు సత్సంగం నిర్వహించి అభ్యాసీలతో కొంత సమయాన్ని గడిపి వారడిగిన ప్రశ్నలకు జవాబులిచ్చారు. మరునాడు వారు విమానమార్గం ద్వారా చెన్నైకు బయలుదేరారు.

## బెంగుళూరు

మాస్టర్ 28 నవంబర్ ఉదయం గం.8-30 ని॥లకల్లా ఉదయం ఫలహారం అనంతరం చెన్నై నుండి బయలుదేరి నత్రంపల్లి ఆశ్రమం ఉదయం గం.11-45 ని॥లకు చేరుకున్నారు. సుమారు 800 మంది అభ్యాసీలకు సత్సంగం నిర్వహించి దాదాపు గం.1-30 ని॥లకు బయలుదేరి బెంగుళూరు పరంధాం ఆశ్రమానికి సాయంత్రం గం.4-30 ని॥లకు చేరుకున్నారు.

మాస్టర్ ఆదివారం ఉదయం సత్సంగం నిర్వహించారు. ముందుగా "విస్పర్స్ ఫ్రమ్ ది బ్రైటర్ వరల్డ్" మూడవ భాగానికి నమోదులు ఇప్పటినుండి ప్రారంభం అయ్యాయని వారు ప్రకటించారు. వారు 12 భాగాలు ఉంటా యని, ప్రతీ సంవత్సరం ఒక భాగం విడుదల చేయబడుతుందని కూడా వారు తెలిపారు.

డిసెంబర్ 3వ తేదీ గురువారం మాస్టర్ క్రెస్ట్‌కు బయలుదేరారు. నిర్వహించ బడుతున్న సాధన కార్యక్రమం యొక్క దాదాపు 40 మంది డెలిగేట్స్ వారికి స్వాగతం పలికారు. సాయంత్రం వారు కేంపస్ అంతటా వారి గోల్ఫ్‌కారులో తిరిగి అక్కడ ఉన్న అభ్యాసీలను హర్షాతిరేకాన్ని కలిగించారు.

4వ తేదీ మాస్టర్ సాధన కార్యక్రమం యొక్క స్నాతకోపన్యాస కార్యక్రమానికి




సిలిగురి





భువనేశ్వర్





బెంగుళూరు



టిప్‌టూర్

వేంచేసి పాల్గొన్న వారందరికీ సర్టిఫికేట్స్ అందచేసారు. మాస్టర్ సాన్నిధ్యంలో ఉన్నందుకు మరియు ఈ కార్యక్రమంలో తామూ ఒక భాగమైనందుకు తమ హర్షాన్ని వ్యక్తపరుస్తూ పాల్గొన్న వారిలో కొందరు మాట్లాడుతుంటే మాస్టర్ ఎంతో ఓపిగ్గా విన్నారు. వారి ప్రసంగంలో మాస్టర్‌గారు, "సిద్ధాంతము-ఆచరణ, సిద్ధాంతము-ఆచరణ, ఇలా అంచెలంచెలుగా నిచ్చెన ఎక్కుతున్నట్లుగా ఇది వెళుతూ ఉంటుంది. స్వీకరించటానికి సిద్ధపడేవారికి విద్యాబోధనలనందించి శిక్షణనిచ్చే అవకాశం, సౌకర్యం ఈ క్రెస్ట్‌లో ఉన్నందుకు నాకు సంతోషంగా ఉంది. ఐతే స్వీకరణ ఒకటే సరిపోదు. ఇక్కడ బోధించిన దానికి కట్టుబడి ఉండటానికి వారిష్టపడు తున్నారా?" అని అన్నారు.

శనివారం డిసెంబర్ 5వ తేదీన, మాస్టర్ క్రెస్ట్‌నందు ప్రశిక్షకులు తమ హృదయాలతో పని చేయాలంటూ వారిని ఉత్తేజితులను చేసే ఒక దృఢమైన సందేశాన్నిస్తూ కర్ణాటక ప్రశిక్షకుల సమావేశాన్ని ప్రారంభించారు. విదేశాలనుండి వచ్చిన కొందరు ప్రశిక్షకులతో కలిపి మొత్తం 145 మంది ప్రశిక్షకులు ఇందుకు హాజరైనారు.



తుమ్‌కూర్

## టిప్‌టూర్

మాస్టర్ డిసెంబర్ 6వ తేదీ ఆదివారం క్రెస్ట్‌నుండి సుమారు 8 గంటలకు టిప్‌టూర్‌కు బయలుదేరారు. వాయువ్య బెంగుళూరు నుండి దాదాపు 160 కి.మీ. దూరంలోని టిప్‌టూర్‌లోని దాదాపు 90 మంది అభ్యాసీలు ఉన్నారు. టిప్‌టూర్‌కు మాస్టర్‌గారు విచ్చేయడం ఇది మూడవసారి మరియు ధ్యానమందిర నిర్మాణం పూర్తయిన తరువాత మొదటిసారి. ఇక్కడకు చేరుకోగానే వారు సత్సంగం సాయంత్రం 5 గంటలకు మరియు 9 గంటలకు ఉంటుందని రెండింటిని తానే స్వయంగా నిర్వహిస్తానని ప్రకటించారు. వారి సాన్నిధ్యంలో ఉండుటకై సమీప సెంటర్లనుండి కూడా అభ్యాసీలు అందరూ కలిపి సుమారు 1000 మంది ఇక్కడకు చేరుకున్నారు.

మరుసటి రోజు మాస్టర్ చివరి సత్సంగాన్ని నిర్వహించి **టుమ్‌కుర్**కు బయలుదేరుటకు ముందుగా కొద్దిసేపు విశ్రమించారు. టుమ్‌కుర్ అభ్యాసీలు మాస్టర్ రాకకై ఎంతో ఆత్రుతతో ఎదురుచూడసాగారు. మాస్టర్ ఈ పర్యటనలో ఎంతో ఉత్సాహంగా ఉండడమే గాక బాబూజీ మహరాజ్ గూర్చి మాట్లాడుతూ, మహాభారతంలోని సన్నివేశాలను గూర్చి మాట్లాడారు. మనం అంధకారంలో ఉన్నప్పుడు మాత్రమే మనం చీకటిని చూడగలుగు తాము. అయితే దానినుండి బయటకు వచ్చేదెలా? బయటకు రావడమే."

మాస్టర్ టుమ్‌కుర్ నుండి భోజనానంతరం బయలుదేరి సాయంత్రం గం.4-30 ని॥లకు బెంగుళూరు చేరుకున్నారు. కాఫీ సేవించిన తదుపరి సూటిగా సత్సంగం నిర్వహించుటకై పరంధాంకు వెళ్ళారు. రోజంతా తీరిక లేకుండా ఉన్నప్పటికీ వారు ఆ రాత్రి చాలా సేపటివరకూ తన పనులను పొడిగించుకున్నారు. బెంగుళూరులో ఇంకోరోజు ఉండడానికై నిర్ణయించుకుని వారు విశ్రమించారు.

## తిరుప్పూర్



తిరుప్పూర్

9వ తేదీ ఉదయం బెంగుళూరునుండి గం.6-15ని॥లకు బయలుదేరి కృష్ణగిరి గం.7-30ని॥లకు చేరు కున్నారు. ఉదయం ఫలహారం తదుపరి 9 గంటలకు మాస్టర్ సత్సంగం నిర్వహించారు. ఈరోడ్ నందు మధ్యాహ్న భోజనానికై ఆగి కాసేపు విశ్రాంతి తదుపరి తిరుప్పూర్, డైమండ్ జూబ్లీ పార్క్‌కు చేరుకున్నారు. కాఫీ సేవించిన వెంటనే "నీవు నీ కాఫీ త్రాగడం అయ్యింది, ఇక నీవు పని ప్రారంభించవచ్చు" అని బాబూజీ అంటారని మాస్టర్ వ్యాఖ్యానించారు. వారు వెను వెంటనే ధ్యానమందిరం నుండి బయలుదేరి గం.6-15 ని॥లకు సత్సంగం నిర్వహించారు. రానున్న మూడు రోజులలో ప్రతీరోజూ ఉదయం గం.6-30 ని॥లకు, 11 గంటలకు మరియు సాయంత్రం గం.5-30 ని॥లకు మూడు సత్సంగములు ఉంటాయని మాస్టర్ ప్రకటించారు. కేరళ, తమిళనాడు నుండి దాదాపు 4000 మంది అభ్యాసీలు అదే విధంగా గుజరాత్‌నుండి ప్రశిక్షకులు అక్కడ హాజరైనారు. అక్కడ అన్ని సౌకర్యములు అందుబాటులో ఉండి భండారా వంటి వాతావరణము అంతటా నెలకొని ఉంది. ధ్యానమందిరంలో మాస్టర్ తానే స్వయంగా మూడు సత్సంగములను నిర్వహించారు.

11వ తేదీన మాస్టర్ సత్సంగమును ఉదయం గం.6-30 ని॥లకు మరియు 11 గంటలకు ధ్యాన మందిరంలో నిర్వహించారు. సాయంత్రం వారు పట్టణంలోని ఒక అభ్యాసీ




మాలంపుర్ఝూ



కోయంబత్తూరు

ఇంటికి విచ్చేసారు. ఆ రోజు గం.5-30 ని॥లకు గల చివరి సత్సంగమును నిర్వహించుటకై సమయానికల్లా వెనుతిరిగి వచ్చారు.

12వ తేదీన మాస్టర్ ధ్యానమందిరంలో సత్సంగములు మూడింటినీ తానే స్వయంగా నిర్వహించారు. 13వ తేదీ ఉదయం మాస్టర్ గం.6-30 ని॥లకు సత్సంగం నిర్వహించి, అక్కడ నుండి బయలుదేరి **కోయంబత్తూర్** ఆశ్రమానికి ఉదయం 11 గంటలకు చేరుకున్నారు. వారు విశ్రాంతి తీసుకుని, తదుపరి అభ్యాసీలందరితో బయట కొద్దిసేపు కూర్చుని అప్పుడు **మాలంపుర్ఝూ**కు బయలుదేరారు.

14వ తేదీ కొంత సమయాన్ని విరామంగా మాలంపుర్ఝూలో గడిపిన తరువాత భోజనానంతరం మాస్టర్ కోయంబత్తూర్‌కు బయలుదేరి ఒక అభ్యాసీ ఇంటికి మధ్యాహ్నం 3 గంటలకు చేరుకున్నారు. భోజనానికి ముందుగా, అలాగే భోజనానంతరం వారు బయట కూర్చోగా, అక్కడ ఉన్న అభ్యాసీలందరూ వారితో కలిసి ఒక మంచి సమావేశాన్ని గడిపారు.

15వ తేదీ రాత్రి భోజనానికి ముందుగా మాస్టర్ తన గదిలో కూర్చుని హిందూతత్వ శాస్త్రం, వేదాలు, బ్రహ్మసూత్రాలు మరియు గీత, (ఆయుర్వేదం, యుగములు మరియు కాలభావనలతో) కలిపి వివిధ విషయాలపై మాట్లాడారు. వారికి ప్రియ విషయములైన వైజ్ఞానిక కల్పితములు మరియు ఐన్‌స్టీన్ ప్రయోగాలు మరియు ఇస్సాక్ అసిమోవ్ కథలైన 'ఫౌండేషన్' వాటి గురించి కూడా క్లుప్తంగా మాట్లాడారు. ఈ సమావేశంలోని ముఖ్య విషయములు :

ఆలోచనలు తమంతటగా ఎటువంటి శక్తి కలిగి ఉండవు. కానీ అవి శక్తి యొక్క కేంద్రాలను ప్రేరేపించగలవు. ప్రార్థన ద్వారా శక్తిని ఉపయోగించడానికి, స్వశక్తిని ఉపయోగించడానికి మధ్య అంతరాన్ని కూడా వారు ప్రస్తావించారు.

కాంతి ప్రయాణం చేయడానికి సమయం తీసుకుంటుంది. ఉదాహరణకు భూమిని చేరడానికి సూర్యకాంతికి 8 నిమిషములు పడుతుంది. కాబట్టి మన కళ్ళతో మనం చూసేదంతా ఎప్పుడూ గతాన్నే, వర్తమానాన్ని కాదు.

ఈ సమావేశం ఎంతో ఉత్తమమైనదై ఆ గదిలోని ప్రతీ ఒక్కరిని ఒక భిన్నమైన చైతన్యానికి కదిలించింది. 16వ తేదీ మాస్టర్ సాయంత్రం గం.4-30 ని॥లకు చెన్నైకు బయలుదేరారు.

## చెన్నై

మాస్టర్ చెన్నై మరలి రాగానే వివిధ కార్యనిర్వాహక పనులతో అవిరళంగా తీరిక లేకుండా ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 200 మంది అభ్యాసీలు క్రిస్టమస్ సెలవు రోజులలో మనపాక్కం ఆశ్రమానికి చేరుకున్నారు.

24 డిసెంబర్ సాయంత్రం మాస్టర్ కేక్ కట్‌చేసారు. అభ్యాసీలు కేరల్స్ పాడగా ఎవరో మాస్టర్‌గారితో ఉంటే క్రీస్తుతో ఉన్నట్లుగా ఉంది అని వ్యాఖ్యానించగా వారు ఈ వ్యాఖ్యకు ప్రేమగా స్పందించారు. ఆశ్రమంలో పండగ వాతావరణం దిగివచ్చినట్లుగా ఉంది.

31 డిసెంబర్‌న మాస్టర్ భారతదేశంలో ఇప్పుడు దాదాపు 2 వారాలుగా ఉన్న స్కాలర్స్‌తో కొంత సమయాన్ని గడిపారు. వారందరూ ఖరగ్‌పూర్‌లో 2 వారాల సమయాన్ని గడిపిన తరువాత శిక్షణా కార్యక్రమంలో రెండవభాగానికి తిరిగి చెన్నై రావలసి ఉంది.

జనవరి 1వ తేదీ ఉదయం మాస్టర్ నూతన సంవత్సర ఆగమన సందర్భంగా సత్సంగము నిర్వహించారు. సత్సంగం తదుపరి సో॥ కమలేష్ పటేల్ మాస్టర్‌గారి, ఈ మధ్య కాలంలోని సందేశాలతో కూడిన డివిడి సెట్‌ను విడుదల చేసారు.

నూతన సంవత్సర సందేశంలో మాస్టర్ "కాబట్టి సోదరీసోదరులారా, మనం ఈ హృదయం ఇచ్చే పిలుపువైపు, ఈ అంతర్వాణిపై దృష్టిని సారించాలి. అవసరమైతే బయటప్రపంచాన్ని వినబడకుండా చెవులు మూసేసుకోండి. కళ్ళు మూసుకోండి, వినకండి. మనకు భగవంతుడిచ్చిన పంచేంద్రియాల ద్వారా మన దృష్టిని బయటనుండి లోనికి మళ్ళించాలి. ఈ విధంగా మళ్ళించకపోయినట్లయితే, ఆధ్యాత్మికత కేవలం మాట్లాడటానికి పనికొచ్చే విషయంగానూ, కేవలం చర్చించే విషయంగానూ, దీనిలో కేవలం శిక్షణపొందే విషయంగానూ మాత్రమే ఉంటుంది కాని, మనం అవసరమైన దృష్టిని పెట్టకపోతే మనం ఎక్కడున్నామో అక్కడే ఉండిపోతాం" ఇలా అన్నారు.

జనవరి 4 మరియు 8 తేదీలలో మాస్టర్ కొన్ని వివాహాలను జరిపారు. వారు ఢిల్లీ మీదుగా సత్కోల్‌కు 15వ తేదీన వెళ్ళవలసి ఉంది.

క్రిస్మస్



స్కాలర్స్‌తో...



చెన్నైలో నూతన సంవత్సరం సందర్భంగా...



## సభ్యత్వములకై కొత్త రేట్లు

**సాంవత్సరిక సభ్యత్వములు**

1. సాంవత్సరిక సభ్యత్వములన్నింటిని దయచేసి Spiritual Hierarchy Publication Trust, Admin Building, BMA,SRCM, Manapakkam, Chennai 600 116 కు పంపగలరు.

2. సాంవత్సరిక సభ్యత్వములు ఏప్రిల్ సంచికతో ప్రారంభమై తదుపరి వచ్చే ఆర్థిక సంవత్సరంలోని జనవరి సంచికతో ముగుస్తాయి.

**పత్రికలు**

- ◆ కాన్‌స్టంట్ రిమెంబ్రన్స్ — రూ. 300.00
- ◆ త్రైమాసిక పత్రిక (హిందీ/తమిళం/తెలుగు/కన్నడం/గుజరాతీ/ మలయాళం/బంగ్లా) — రూ. 100.00

**జీవిత సభ్యత్వం**

సభ్యత్వ పత్రము మరియు SHPT విరాళపత్రంతో కలిపి మొత్తాలను దయచేసి Managing Trustee, Spiritual Hierarchy Publication Trust, 'Divine Bliss', North Block-7A, 2/3, Judges Court Road, Kolkata-70 027 (WB) India.


**పుస్తకములు/దృశ్యశ్రవణముల కొరకై జీవిత సభ్యత్వం కార్పస్:**

- ◆ ఇంగ్లీష్ — రూ. 6000
- ◆ హిందీ — రూ. 4500
- ◆ మరాఠీ/తమిళం/తెలుగు/కన్నడం/గుజరాతీ/మలయాళం — రూ. 3000
- ◆ దృశ్య/శ్రవణాలు — రూ. 25,000

**పత్రికలకై జీవిత సభ్యత్వం కార్పస్:**

- ◆ కాన్‌స్టంట్ రిమెంబ్రన్స్ — రూ. 3000
- ◆ హిందీ-సహజమార్గ్ — రూ. 2000
- ◆ త్రైమాసిక పత్రిక (తమిళం / తెలుగు / కన్నడం / — రూ. 1500


## కొత్త ప్రచురణలు





**కాన్‌స్టంట్ రిమెంబ్రన్స్**
జనవరి 2010




**'రియాలిటీ ఎట్ డాన్'**
(పునః ముద్రణ) తమిళం





**రివీలింగ్ పర్సనాలిటీ**




**హియర్ అండ్ నౌ**
(డివిడి సెట్స్)

## గతంలోనికి ఒకసారి తొంగిచూచుట

మాస్టర్లకు సంబంధిత సందేశాలు మరియు సన్నివేశాల యొక్క క్షణకాల దర్శనాన్ని మీకు అందించే ఉద్దేశ్యంతో పూజ్య లాలాజీ కాలం నుండి, మన మిషన్‌లో నమోదు కాబడిన సాహిత్యం మరియు పత్రికలతో ఈ కొత్త విభాగం ప్రారంభం కాబోతోంది. ఈ సంచికలో 60 సంవత్సరాల కంటే ముందుగా, అది 1950 సంవత్సరం కన్నా ముందు కాలంపై మేము దృష్టి సారిస్తున్నాము. ఈ విభాగాన్ని చదివి మీరు ఆనందిస్తారని మేము ఆశిస్తున్నాము.



**లాలాజీ** తన సహచరులనెందరినో కలుసుకోవడానికై ఎన్నో ప్రదేశాలకు విస్తృతంగా ప్రయాణం చేసేవారు, ఎందరో 'సాధకులు' కూడా వారి నివాసానికి విచ్చేసి అక్కడ బస చేసేవారు. ఈ ఉత్తరాలలో అభ్యాసీలకు చెప్పబడిన కొన్ని ప్రాంతాలు బృందావన్, ఈటా, కాన్పూర్, మణిపురి మరియు ఒరయ్. వారి వివిధ లేఖలు మరియు రచనల నుండి కొన్ని ఆణిముత్యాలు.

**డిసెంబర్ 1929:**

లాలాజీ లేఖలు బాబుజీకి : క్లేశాల బారిపడడం ఎంతో మంచిది. గృహం సహనానికి మరియు నమ్రతకు పాఠశాల వంటిది. ఒక విధమైన ఆలోచన ప్రకారం అటువంటి విషయాలలో సహనం తపస్సు వంటిది. ఇతర విధములైన తపస్సులకన్నా అది ఉత్తమమైనది. కనుక విచారం మరియు ప్రతిఘటనా భావనలకు బదులుగా మనిషి 'గైరత్'ను ఆశ్రయించవలెను. (వ్యక్తి వాస్తవానికి తప్పు తనది కాకపోయినా, తనదనే భావనను కలిగి ఉండుట)

**ఏప్రియల్ 1930 :**

లాలాజీ మహరాజ్ నుండి మరొక లేఖ: "జనులలో చాలామంది పూజను సంప్రదాయబద్ధంగా చేస్తుంటారు. వాస్తవమైన ప్రేరణ, వ్యధ మరియు అవిశ్రాంతత అందు ఉండవు. లేదంటే వారు స్థితులను తప్పక అనుభూతి చెందేవారు, మరియు ప్రతీరోజు వారిలో ఒక కొత్త జీవితం నింపబడి ఉండేది."

*మూలం : ఆటోబయోగ్రఫీ ఆఫ్ రామచంద్ర వాల్యూ.1 (1899-1932) / కంప్లీట్ వర్క్స్ ఆఫ్ రామచంద్ర వాల్యూం 3.*



# ఆశ్రమాల తాజా సమాచారం

## లక్నో ఆశ్రమము - ధ్యానమందిరం

లక్నో ఐఐఎమ్‌రోడ్ నందు బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, ధ్యానమందిర నిర్మాణం ప్రారంభం అయింది. కట్టదలచిన హాల్ కొలతలు 30×48 మీ. కలదై సుమారు 3000 మంది అభ్యాసీలు కూర్చునే వీలు కలదు. స్టీల్ ఫ్రేమ్ స్ట్రక్చర్‌ను ఉపయోగించి హాల్‌ను నిర్మించనున్నారు.

SRCM సెక్రటరీ, సోదరులు ఉమాశంకర్ 2009 నవంబర్ 11వ తేదీన ఫౌండేషన్‌ను ప్రారంభించారు. 2010 మార్చి చివరి నాటికల్లా నిర్మాణం కార్యక్రమం పూర్తి కావచ్చును.

## వారణాసి

2009, నవంబర్ 2వ తేదీన వారణాసి, సారనాధ్, లయ యోగ ఆశ్రమము నందు ధ్యానమందిర నిర్మాణం, సో॥ ఉమాశంకర్‌గారిచే ప్రారంభించబడింది. 2006 ఫిబ్రవరి 16వ తేదీ నాడు మాస్టర్‌చే శంకుస్థాపన చేయబడింది.

ఈ ధ్యానమందిరం అష్టభుజి ఆకారంలో ఉండి 8000 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కలిగి ఉంటుంది. ఒక రోజులో పిల్లర్స్ ఫౌండేషన్ కొరకై త్రవ్వకం పనులు, పిల్లర్స్ ఎనిమిదింటికి ఫుటింగ్ పనులు పూర్తి అయ్యాయి.

## చిరక్కార, కోలం, కేరళ

మాస్టర్‌గారు ఈ మధ్యకాలంలో కేరళ, కోలం, చిరక్కారకు విచ్చేసినపుడు ఈ ఆశ్రమానికి 'తపోవన్' అని పేరు పెట్టారు. 2008, ఫిబ్రవరి 2 నాటి నుండి ఈ ఆశ్రమం పనిచేయనారంభించింది. కొల్లమ్‌లోని అనేక ప్రాంతాలనుండి వచ్చి అభ్యాసీలే కాక, ఇరుగు పొరుగు రాష్ట్రాలైన తిరువనంతపురం, పాత్‌నంతిట్ట మరియు అలంపుజా నుండి కూడా అభ్యాసీలు ఈ ఆశ్రమానికి వస్తుంటారు. కొల్లమ్‌కు ఉత్తరంగా నేషనల్ హైవే 47 కు 25 కి.మీ. దూరంలో, తిరువనంత పురానికి ఉత్తరంగా 45 కి.మీ. దూరంలో 'తపోవన్' ఆశ్రమం ఉంది.

వన్యప్రాంత పరిసరాలు చుట్టూ ఉండగా, దగ్గరలో ఎన్నో కొబ్బరి తోటలు వరి పొలాలతో పాటు ఇతర చెట్లు కూడా ఉన్నాయి. ఆశ్రమానికి ఎదురుగా స్వచ్ఛమైన నీటితో ఒక సెలయేరు ప్రవహిస్తూ ఉంటుది. స్థానిక కార్యక్రమాలకు సుమారు 150 అభ్యాసీలు ఇక్కడ కలుసుకుంటూ ఉంటారు. ప్రతినెల మొదటి ఆదివారం ఫుల్‌డే కార్యక్రమంగా ఇక్కడ జరుగుతుంటుంది. పిల్లల సెంటర్ వారు VBSE కార్యక్రమా లను కూడా నిర్వహిస్తూ ఉంటారు. మాస్టర్‌గారిచే ఇక్కడ నింపబడిన పవిత్ర వాతావరణమునుండి లబ్ధిపొందుటకై అభ్యాసీలందరూ ఇక్కడకు ఆహ్వానితులే.

## జోనల్ ఆశ్రమము, గోరఖ్‌పూర్

2009 డిసెంబర్ 2వ తేదీన సో॥ ఉమాశంకర్ ఆశ్రమ స్థలం వద్ద శంకుస్థాపన చేసారు. గోరఖ్‌పూర్ నుండి మరియు సమీప సెంటర్లనుండి సుమారు 150 మంది అభ్యాసీలు ఈ సందర్భంగా హాజరయ్యారు. రానున్న కాలంలో బసంత్ నాటికి ధ్యానమందిరం పూర్తి కాగలదని ఆశిస్తున్నారు. ఆశ్రమస్థలం దట్టమైన పచ్చటి చెట్లతో గల అందమైన సగౌన్ అడవి కుషుంబికి ఎదురుగా వుంది.

ఈ సందర్భంగా సో॥ ఉమాశంకర్ ప్రతి ఒక్కరూ మాస్టర్‌గారి సాన్నిధ్యాన్ని అనుభూతి చెందే కాంతి కేంద్రాలు ఆశ్రమాలని అన్నారు. ఈ లక్ష్యం కొరకై అభ్యాసీలందరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన అభ్యాసీలను కోరారు. మాస్టర్‌గారి సేవచేయు, సేవను పొందు అనే ప్రముఖమైన సందేశాన్ని వారు ఉదహరించారు.


లక్నో



వారణాసి



చిరక్కార



## యువత కార్యక్రమం - హుబ్లి, ఉత్తర కర్ణాటక

ఒక దృశ్య శ్రవణ విశదీకరణ కార్యక్రమాన్ని ఒకటి 25-10-2009వ తేదీన హుబ్లీ సెంటర్‌లో నిర్వహించారు. సుమారు 15 మంది యువ అభ్యాసీలు తమ స్నేహితులు 25 మందిని తమతో తీసుకొని వచ్చారు.

ఈ కార్యక్రమాలతో యువతను ఉత్తేజితులను చేయుటకై నాయకత్వం, ఇతరుల మాటను వినదగు కళ, వ్యక్తిత్వ వికాసం, సౌశీల్య నిర్మాణం సంబంధాలు, మనం ఉదాహరణగా నిలచుట, భావ ప్రకటన, ఆశయం మరియు కోరిక మరియు ధ్యానం ద్వారా మనస్సు క్రమబద్ధీకరణవంటి అంశాలను ఎంచుకున్నారు.

మాస్టర్‌గారి సందేశములను సందర్భోచితంగా ప్రదర్శించారు. తమ తల్లిదండ్రుల పట్ల, సంఘం యెడల వీటన్నింటినీ నుంచి స్వయంగా తమపై తమకి బాధ్యత ఉందనే భావనను యువతకు కలిగించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రయత్నించింది. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనేందుకు యువతను పెంపొందించి, సంసిద్ధం చేసేందుకే కూడా ఈ కార్యక్రమం కోరుకుంటోంది.



శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్



## ప్రశిక్షకుల శిక్షణ

మాస్టర్‌గారి భౌతిక సాన్నిధ్యంతో, ఈ మధ్యకాలంలో నిర్వహించిన ప్రశిక్షకుల శిక్షణా కార్యక్రమములు ఆశీస్సులందుకుని, వారి ప్రసంగములు, సత్సంగములతో చైతన్యాన్ని పొందాయి. పాల్గొన్న వారికి ఇది ఒక ప్రేరణాత్మకమైన మరియు ప్రోత్సాహకరమైన అనుభవం.

### గుజరాత్



గుజరాత్‌నుండి 70 మంది ప్రశిక్షకులు తిరుపూర్ చేరుకుని తిరుపూర్, కోయంబత్తూర్ మరియు మాలంపుర్ఝూ రిట్రీట్ సెంటర్లలో డిసెంబర్ 10 నుండి 14 వరకూ మాస్టర్‌గారితో గడిపారు. మాస్టర్ అక్కడ ఉన్న అభ్యాసీలకు ప్రతిరోజు మూడు సిట్టింగ్స్ ఇచ్చేవారు. మంచి అభ్యాసి యొక్క దృక్పథం గూర్చి మాస్టర్ మాట్లాడారు.

- అంతరంగానికి ఏకాగ్రతను మళ్ళించడం
- ఇతరులను అర్థం చేసుకొనుటకై సహనంతో వినడం
- ఇతరులను క్రిందికి దిగజార్చకుండా, వారి నుండి నేర్చుకునే ప్రవృత్తిని అలవర్చుకోవడం
- మనం చేసే ప్రతీ దానిలో సహనాన్ని పెంపొందించుకోవడం.

### కర్ణాటక

మాస్టర్ 2009 డిసెంబర్ 5వ తేదీ బెంగుళూరు క్రెస్ట్‌నందు 140 మంది ప్రశిక్షకులను ఉద్దేశిస్తూ, కర్ణాటకలో సహజ మార్గ సాధనపట్ల భక్తిశ్రద్ధలు లోపిస్తున్నాయని, ప్రశిక్షకులు కొత్త సెంటర్లకు వెళ్ళి మిషన్ అనే హృదయానికి ధమనుల్లా (arteries) పనిచేయవలసిన అవసరాన్ని స్పష్టీకరించారు.



### ఆంధ్రప్రదేశ్

బాబూజీ మెమోరియల్ ఆశ్రమం, చెన్నై ఆంధ్రప్రదేశ్ ప్రశిక్షకులను డిసెంబర్ 25 నుండి 27 వరకూ ఒక సమావేశానికి ఆతిథ్యం వహించింది. రాష్ట్రంలో విపత్కర రాజకీయ పరిణామాల దృష్ట్యా రవాణా సౌకర్యముల సమస్యలు ఉన్నప్పటికీ సుమారు 180 మంది ప్రశిక్షకులు ఇందు పాల్గొన్నారు.

ప్రశిక్షకుల పని, సౌశీల్యం, విస్పర్స్ మరియు సహజ మార్గం – ఒక జీవన విధానం వంటి అంశాలపై ప్రసంగములు, విరామంలో ముఖాముఖి మరియు ప్రతిస్పందనలతో ఈ సమావేశం జరిగింది. మాస్టర్ ఆదివారం ఉదయం సుమారు 11 గంటలకు ప్రశిక్షకులకు ఆనందాన్ని కలిగిస్తూ వారితో గడిపిన గంట వ్యవధిలో కొంతసేపు మాట్లాడి, తదుపరి వారికి సిట్టింగ్ ఇచ్చారు.

### మహారాష్ట్ర



పూనే సెంటర్‌వారు నవంబరు 13-15 తేదీలలో మహారాష్ట్ర ప్రశిక్షకులకు మూడురోజుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా 50 మంది ప్రశిక్షకులు హాజరైనారు. మొదట అభ్యాసీగా, క్రమబద్ధ సాధన యొక్క ప్రాముఖ్యత, అభ్యాసీలకు సిట్టింగ్స్ ఇవ్వడం, మిషన్ కార్యక్రమములు మరియు ప్రచురణలు మొదలైన అంశాలను ఎంచుకోవడం జరిగింది. నూతనంగా నియమితులైన ప్రశిక్షకులు ఉత్తేజితులై స్ఫూర్తిని పొంది అంకిత భావనతో పనిచేయాలనే దృఢ విశ్వాసంతో వెనుతిరిగారు.

### ఓపెన్‌హౌస్, ముంబై-మహారాష్ట్ర

ముంబై అణుశక్తినగర్ నివాసితులకు 2009 నవంబర్ 8వ తేదీ ఆదివారం SRCM వారు హోమీబాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ నందు ఒక ఓపెన్‌హౌస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 120 మంది హాజరయ్యారు. SRCMపై మరియు సహజ మార్గ విధానం ద్వారా ధ్యాన సాధనను గూర్చి సోదరి ధారేశ్వర్ క్లుప్తంగా మాట్లాడారు. సాయంత్రము "సైన్స్ ఆఫ్ ద సెల్ఫ్ - ఎక్స్‌ప్లోరింగ్ ద నేచురల్ పాత్" అనే అంశం ఇవ్వబడినది.

SRCM జాయింట్ సెక్రటరీ సో॥ ఏ.పి.దురై, మన జీవితాలలోని ఆధ్యాత్మిక మరియు భౌతిక విభాగాల రెండింటి నడుమ సమతుల్యతను తీసుకురావడానికై ధ్యానం యొక్క ఆవశ్యకతను విపులీకరించారు.

సో॥ భాటియా తాను సహజ మార్గానికి ఏ విధంగా వచ్చినది మరియు తన జీవితంలో అది తీసుకువచ్చిన మార్పును గూర్చి అందరితో పంచుకున్నారు. అనంతరం స్వల్ప నిడివి గల ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరిగింది. శ్రోతలు కొందరు వ్యక్తిగత, ఆరోగ్య సమస్యలు మొదలైన సమస్యలెన్నింటికో సహజ మార్గం పరిష్కారాలను అందచేస్తుందా అని అడిగారు.

చివరగా, మాస్టర్‌గారి 'సత్వరముక్తి' అనే సందేశాన్ని ప్రదర్శించారు. ఇది పాల్గొన్నవారిని కదిలించినదై వారిలో 22 మంది పరిచయాత్మక సిట్టింగులు తీసుకుని ధ్యానసాధనను ప్రారంభించారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్


జైపూర్



భోపాల్


ఇండోర్

## అభ్యాసీ శిక్షణా కార్యక్రమములు (ఎటిపి)

**జైపూర్** సెంటర్ 2009 నవంబర్ 22వ తేదీన కొత్త అభ్యాసీల కొరకై ఒక పూట శిక్షణా సదస్సును ఏర్పాటుచేసారు. ప్రసంగములు మరియు సాధనకు సంబంధించిన అనేక అంశాలపై ప్రశ్నోత్తరాల కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమలో పాల్గొన్న సుమారు 30 మంది అభ్యాసీలు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమైనదని, మిషన్‌గూర్చి మరియు దాని విభిన్న కార్యక్రమాల గూర్చి ఇంకా అధికంగా తెలుసుకోవడానికి కొత్తగా చేరినవారు ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనాలని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

2009 నవంబరు 27 నుండి 29 వరకు **భోపాల్** ఆశ్రమం ఒక రెసిడెన్షియల్ ఎటిపిని ప్రశాంత ఆశ్రమ వాతావరణంలో నిర్వహించగా సుమారు 50 మంది అభ్యాసీలు పాల్గొన్నారు. సాధనాయుతమైన అంశాలపై ప్రశ్నోత్తరాల సదస్సు మరియు ప్రజంటేషన్స్‌ను బోధనా సిబ్బంది స్పష్టీకరించారు. వాతావరణమంతా సోదరభావం మరియు సమైక్యతతో ఉండి పాల్గొన్నవారు తమ సాధనను క్రమబద్ధం చేయాలనే దృఢ నిశ్చయంతో వెనుతిరిగారు.

**రాంచీ** సెంటర్ 2009 నవంబరు 29న మొదట ఎటిపిని గత సంవత్సర కాలం లోపు చేరిన వారందరికీ నిర్వహించారు. సో॥ తివారి, సో॥ లాల్, సో॥ తనేజా, సో॥ సాహు, సో॥ మిశ్రా మరియు సోదరి తివారిలు స్మృతి వారిచే రూపొందించిన దృశ్య, శ్రవణ సాధనములను ఉపయోగించి శిక్షణా కార్యక్రమంలో వివిధ భాగాలను చేపట్టారు. మిషన్‌గూర్చి మరియు సాధనలోని విభిన్న అంశాలపై ఒక స్పష్టమైన అవగాహనను దృశ్య, శ్రవణసాధనముల ద్వారా మాస్టర్‌గారి ప్రసంగములు అందించినందుకు పాల్గొన్నవారిచే అవి ఎంతగానో ప్రశంసలు పొందినవి.

2009 డిసెంబర్ 6వ తేదీన మధ్యప్రదేశ్ **ఇండోర్** సెంటర్‌వారు అనుభవాలను పంచుకునేందుకు ఒక సదస్సును నిర్వహించారు. మాస్టర్‌గారితో ఈమధ్య కాలంలో ప్రయాణం చేసిన అభ్యాసీలు మరియు వివిధ శిక్షణా కార్యక్రమములకు హాజరైనవారు తమ అనుభవాలను పాల్గొన్నవారితో పంచుకున్నారు. బెంగుళూరు క్రెస్ట్ నందు ఒక శిక్షణా కార్యక్రమానికి హాజరైన సో॥ ఆప్తే ఆ కార్యక్రమం గురించిన వివరములను విపులీకరించి, ప్రతీ ఒక్కరూ ఆ కార్యక్రమంలో పాల్గొన వలసినదిగా ప్రేరేపించారు.

మాస్టర్‌గారిచే గాంగ్‌టక్ పర్యటనలో అదృష్టవశాత్తు పాలుపంచుకున్న సో॥ ముంద్ర తన ప్రయాణంలో తీసిన అందమైన ఫోటోలను అందరితో పంచు కున్నారు. ఈ ప్రదేశాలకు వెళ్ళడానికి మాస్టర్‌కు గల ఆత్రుతను, ఉత్సాహాన్ని ఆయన వర్ణించారు. అంతేగాక ఆయన పంచుకున్న కొన్నింటిలో చమత్కారమైనవి ఉన్నప్పటికీ అవి మాస్టర్‌గారిచే చేయబడిన అర్థవంతమైన వ్యాఖ్యలు. ఖరగ్‌పూర్ క్రెస్ట్‌నందు మాస్టర్‌తో ఉండే అవకాశాన్ని పొందిన సో॥ రవేర్‌కర్, మాస్టర్ ఇచ్చిన ప్రసంగాలలోని ముఖ్యమైన విషయాలను అందరితో పంచుకున్నారు. వివిధ అను భవాలను విన్న అభ్యాసీలు అంతర్గత ఆనందంతో నింపబడి ఉండడం గమనార్హం.

గుజరాత్, **భుజ్** నందు నవంబర్ 15వ తేదీన ఒకపూట నిడివి గల శిక్షణా సదస్సును దాదాపు 21 మంది అభ్యాసీలు పాల్గొనగా నిర్వహించారు. మిషన్‌ను వీడి వెళ్ళినవారు కూడా ఆ సదస్సుకు హాజరైనారు. సాధనా సంబంధిత వివిధ అంశాలపై ప్రసంగములు ఇందు చోటు చేసుకున్నాయి. సత్సంగం ప్రాముఖ్యతను నారదుడు వివరిస్తూ ఉన్న ఒక నాటికను కూడా అభ్యాసీలు ప్రదర్శించారు. పాల్గొన్నవారు వారి సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ కార్యక్రమం దోహదకారి అయ్యి వారందరూ అత్యుత్సాహంతో వెనుతిరిగారు.

**వడోదర** సెంటర్ యువత కొరకై ఒక వర్క్‌షాప్‌ను ఒకటిన్నర రోజు కార్యక్రమంగా నవంబర్ 14–15 తేదీలలో నిర్వహించారు. దాదాపు 35 మంది అభ్యాసీలు ఈ సెమినార్‌లో పాల్గొన్నారు. యువత సహజ మార్గ సాధన గూర్చి అధికంగా నేర్చుకోవడానికి, మిషన్‌లో తమ పాత్రపై జాగరూకత కలిగి ఉండడానికీ మరియు అందరితోగల సోదరభావాన్ని పటిష్టం చేసుకోవడానికి ఈ సదస్సును అయిదు విభాగాలుగా విభజించారు. ఈ సెమినార్ ఉపయోగకరమైనదని మరియు ఎంతో నేర్చుకున్నామని పాల్గొన్నవారు కనుగొన్నారు.

2009 నవంబర్ 15న **దావణగేరే** సెంటర్‌వారు చిత్రదుర్గ, కరూర్, హరిహర మరియు భద్రావతి సెంటర్ల అభ్యాసీలు సుమారు 70 మందితో కలిపి ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది.

సో॥ రమణి ఆర్, సో॥ నగేష్, సోదరి ఇందిరా ప్రసాద్ మరియు సోదరి సుజాతలు పాల్గొన్నారు. మొదట సమావేశంలో చర్చలకే అభ్యాసీలను నాలుగు విభాగాలుగా వర్గీకరించారు. ప్రతీ ఒక్క గ్రూపు నిర్వాహకుడు తమ గ్రూపులో చర్చించిన ముఖ్య అంశాలను వివరించారు. కొందరు అభ్యాసీలకు ఈ అంశాలపై కొన్ని సందేహాలు కలవు. శిక్షణ సిబ్బంది ప్రతీ అంశాన్ని స్పష్టంగా విశదీకరించి వాటికి సమాధానాల నిచ్చారు.

రెండవ సమావేశంలో సో॥ బి.శ్రీనివాస, ఆధ్యాత్మిక పథంలో మాస్టర్‌గారు ప్రధానపాత్ర వహిస్తారని, ఏ విధంగా మనం మాస్టర్‌కు సహకరించాలన్న విషయాన్ని విశదీకరించారు.

అభ్యాసీల ప్రవృత్తి, స్వభావములు ప్రతిబింబిస్తూ ఉన్న ఒక నాటికను పిల్లలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ప్రతీ అభ్యాసీకి ఎంతో సమాచారాన్ని అందించడమే గాక వాతావరణమంతటా ఆనందం వెల్లివిరిసింది.

రాంచీ



భుజ్



దావణగేరే



# VBSE కార్యక్రమాలు



### హోషన్‌గాబాద్

హోషన్‌గాబాద్ సెంటర్‌లోని SEVA స్కూల్‌నందు VBSE సిలబస్ ప్రకారం విలువలను బోధించడానికి ఒక పిరియడ్‌ను కేటాయించారు. ఇది గత రెండు సంవత్సరాలనుండి జరుగుచున్నది. ఈ సంవత్సరం స్కూల్ వార్షికోత్సవ సమావేశం గురించి జరిగిన ప్రణాళికలో స్కూల్ యాజమాన్యం విలువలపైన కేంద్రీకరించడానికి నిర్ణయించారు. అందుకోసం VBSE కో–ఆర్డినేటర్ సహాయం కోరారు. వలంటీర్ల బృందం 'ఆనందం' అనే విలువను ఎంచుకున్నారు. ఈ విలువ గురించి అనేకరకాల అంశాలను వలంటీర్ల బృందం విద్యార్థులతో కలిసి పనిచేసి, ఒక చిన్న నాటిక, పాటలు, డ్యాన్స్‌లలో పొందుపరిచారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనారు. ఈ విధంగా చాలామంది ప్రజలకు వీటి సమాచారం అందింది.

విలువలతో కూడిన విద్యను బోధించడం వల్ల ఈ స్కూల్ చాలామంది తల్లి దండ్రులను ఆకర్షించడం ద్వారా, మన పూజ్య గురుదేవులకు వినయపూర్వక సేవలనందిస్తున్నారు.

### ఉర్‌సులైన్ కాన్వెంట్, రాంచీ



నవంబర్ 5, 2009న 900 మంది విద్యార్థులు ఒక గంటసేపు జరిగిన కార్యక్రమంలో కాలంయొక్క విలువ, కాలాన్ని ఎలా ఉపయోగించుకోవాలి, మానవ జీవిత లక్ష్యం అనే అంశాల గురించి తెలుసుకున్నారు. పిల్లలతో మిషన్ యొక్క ప్రార్థనను పంచుకోవడం జరిగింది.

మనస్సు నందు ముద్రలు లేకుండా వుండడానికి పిల్లలను పనులు చేసి దానిని మరిచిపొమ్మని సలహా ఇవ్వడం జరిగింది. చెడు మరియు మంచి అలవాట్లను మనం ఏ విధంగా అలవరచుకొంటాం, ఏ విధంగా వాటికి బానిసలవుతామన్న దానిపై ప్రయోగాల ద్వారా, ఉదాహరణల ద్వారా తెలియజేయబడింది.

నాలుగు D's ను వినియోగించి కాలాన్ని మరియు పనిని సరియైన పద్ధతిలో ఉపయోగించే పద్ధతిని బ్రదర్ అరుణ్‌కుమార్ తెలియజేశారు. పనులను కేటగిరిల క్రింద విడదీసి వేరేవేరు బుట్టలలో వేయమని విద్యార్థులకు సలహా ఇచ్చారు. వీటిలో ఇతరులకు పని అప్పగించడం (Delegated) మొదటిది, జాప్యం (Delayed) చేయగలిగినది రెండవది, తొలగించవలసినవి (Deleted) మూడవది, ఇక మిగిలినవి చేయవలసిన పనులు (To be Done) జాప్యం లేకుండా వెంటనే చేయాలి.

ముగింపున జరిగిన సమావేశంలో స్కూల్ యొక్క కార్యనిర్వాహకులు, విద్యార్థులడిగిన ప్రశ్నలనుబట్టి వారికి ఈ కార్యక్రమం నచ్చినట్లుగా అనిపించింది.

### ఫరక్కా, పశ్చిమ బెంగాల్

ఫరక్కా DPS ప్రిన్సిపాల్ అయిన బ్రదర్ సుబ్రమణ్యకుమార్ మరియు బ్రదర్ విజయకుమార్ VBSE కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని రెండు రోజులుగా విభజించారు. డిసెంబర్ 11న మొదటి సమావేశంలో 6–8 తరగతుల పిల్లలు 300 మంది, రెండవ సమావేశంలో 9–11 తరగతులకు చెందిన 200 మంది పిల్లలు పాల్గొన్నారు. డిసెంబర్ 12న టీచర్ల సదస్సుకు ఫరక్కాలోని కొన్ని స్కూళ్ళ నుండి 57 మంది టీచర్లు, ముగ్గురు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

చాలా ప్రయోగాలు మరియు కథల ద్వారా పిల్లలను విలువల గురించి తెలియజేశారు. రెండు గ్రూపులకు చెందిన విద్యార్థులు మరియు టీచర్స్ ప్రయోగాలను చాలా చక్కగా అర్థం చేసుకొని, వాటిలోని విషయాలను గ్రహించారు. చివరగా విద్యార్థులను టీచర్లుగా ఊహించుకొని విద్యార్థుల ఆకాంక్షలను రాయమన్నారు మరియు టీచర్ల దగ్గరనుండి విద్యార్థులు ఆకాంక్షిస్తున్నది కూడ రాయమన్నారు.

తరువాత రోజు జరిగిన టీచర్ల సమావేశంలో విద్యార్థుల నుండి సేకరించిన విషయాలను వారికి సమర్థవంతంగా తెలియజేయబడింది. టీచర్లు విద్యార్థులలోని జ్ఞాననిధులను తెరవడానికి ప్రయత్నిస్తున్నారా లేక వారికి వచ్చే జీతం గురించి మాత్రమే ఆలోచనలలో వున్నారా, మనకు విద్యను నేర్పిన చాలామంది టీచర్లలో ఎందువల్ల మనం కొంతమంది టీచర్లనే గుర్తుంచుకుంటాం, విద్యార్థులు అనుకరించేట్లుగా ఆదర్శవంతంగా మనం వుంటున్నామా? అన్న విషయాల గురించి టీచర్లను యోచించమన్నారు.

ఈ కార్యక్రమం పట్ల ఉపాధ్యాయులు ఎంతగానో ప్రభావితులయ్యారు మరియు ఈ కార్యక్రమాన్ని పునరావృతం చేయాలని, ధ్యానంపై ఒక అంశాన్ని మొదలైన వాటిని కూడా దీనిలో చేర్చాలనే అభ్యర్థనలు వచ్చాయి.

### హుబ్లీ

హుబ్లీ సెంటర్‌లో నవంబర్ 10న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఒక కార్యక్రమం జరిగింది. బెంగుళూరు నుండి వచ్చిన సోదరి మాధురి మరియు సోదరి సరోజ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 41 మంది టీచర్లు, 15 మంది అభ్యాసీలు పాల్గొన్నారు.

విలువల యొక్క అర్థాన్ని సోదరి మాధురి విశదీకరించారు, సోదరులు అజిత్ కామాత్ విలువల యొక్క అవసరాన్ని విశదీకరించారు. వయస్సుతో పిల్లల గ్రహణ శక్తి ఎలా మారుతుందోనన్న విషయాన్ని వివరిస్తూ, 4 నుండి 7 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఏ విధంగా టీచర్లను అనుకరిస్తారని తరువాత వారిలో అంచనా వేసే గుణం అభివృద్ధి చెందుతుందని సోదరి సరోజ విశదీకరించారు. మూడు రకాలైన మనస్తత్వాలతో టీచర్ క్లాస్‌రూమ్‌లోకి వస్తారు. అవి భౌతికం, మానసికం మరియు మానసిక ఉద్వేకం. పిల్లలుకూడా అదే రకమైన మనస్తత్వాలతో క్లాస్‌రూమ్‌లోకి వస్తారు. టీచర్ల యొక్క తీరు పెద్దలకన్నా ముందుగా పిల్లలు అతి శీఘ్రంగా తెలుసుకోగలుగుతారు.

సహకారాన్ని ఇవ్వడం మరియు తీసుకోవడం, హృదయాలని తెరవడంలాంటివి అర్థమయేటట్లు కొన్ని ఆటలు ఆడించారు. క్లిప్, అద్దం, పెన్ను లాంటి సాధారణమైన వస్తువులను టీచర్లకు ఇచ్చి వాటియొక్క విలువలను రాబట్టమని సామూహిక చర్చను నిర్వహించారు. చరిత్ర మరియు భౌగోళిక శాస్త్రాలకు విలువలను జోడించమని టీచర్లకు చెప్పారు. తదుపరి జరిగిన ముఖాముఖి చర్చా కార్యక్రమంలో టీచర్లందరు పాల్గొన్నారు.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

**అనుభవాలను పంచుకోవడం, బెంగుళూరు**

బెంగుళూరులోని పరంధాం ఆ(శమంలో డిసెంబరు 20, 2009న ఉదయం



సత్సంగం తరువాత కార్యక్రమాన్ని పొడిగించడం జరిగింది. ఈ సమ్మేళనంలో అభ్యాసీలు, ఈమధ్యన జరిగిన మాస్టరుగారి పర్యటనలో తమకు కలిగిన అనుభవాలను, తాము నేర్చుకొన్న విషయాలను గూర్చి చర్చించారు. ఈ సమావేశంలో బయల్పడిన భావనలు కొన్ని ఇవ్వబడినవి.

- మాస్టరుగారి కార్యం హృదయం నుండి హృదయానికి ఉంటుంది. ఆయన ప్రతీ అభ్యాసీ హృదయంలోని వేదనలకు, బాధలకు సత్వరమే స్పందిస్తారు. మనం చేయవలసినదల్లా వారి కొరకై హృదయాన్ని తెరచి ఉంచవలెను.
- 'అంతరంలో ఎలా ఉంటామో, బాహ్యంగా కూడా అలాగే ఉండాలి' అదే సచ్ఛీలత అని మాస్టర్ అన్నారు. మాస్టర్‌ను మనం గమనించి దీనిని సాధనలో ఏ విధంగా జత చేయవలెనో నేర్చుకోవలెను.
- మాస్టర్‌గారి ప్రతీ పర్యటన, ప్రతీ అభ్యాసీకి సహనాన్ని నేర్చుకోవడానికి మరియు నిరీక్షణలో ఎదురుచూడడానికి ఒక అవకాశం వంటిది. కనుక మాస్టర్ పర్యటన వివిధ స్థాయిలలో శిక్షణను బోధించే ఒక శిక్షణాయుత పునాది వంటిది.
- ఏ సెంటర్‌కయినా మాస్టర్ పర్యటన అనేది ఆధ్యాత్మిక సాధనలో ఎదగడానికి మనకు అవకాశాన్ని కలిగిస్తుంది. కనుక వారి పర్యటనకు ముందుగానే మనం సిద్ధపడి ఉండడం ద్వారా దీనిని అధికతరం చేయాలి.

అనుభవాలలో చాలావాటిని మాటలలో చెప్పనలవి కాదు. వీటిని మన హృదయాంతరాళాలలో పదిలపరచుకుని, దానిని వారి పట్ల ప్రేమగాను, కృతజ్ఞత గానూ మార్చాలి.

**కోల్‌కత ఆశ్రమ వార్షిక వ్యవస్థాపక ఉత్సవాలు**

కోల్‌కత ఆ(శమ 6వ వ్యవస్థాపక దినాన్ని, డిసెంబర్ 25న ఉత్సాహంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు మరియు అభ్యాసీలకు ఆటల పోటీలను నిర్వహించారు. సిస్టర్ జైన్ మరియు సిస్టర్ కొఠారి నిర్వహించిన ఈ పోటీలలో



100 మందికి పైగా అన్ని వయసుల వారు పాల్గొన్నారు.

మూడు సంవత్సరాల కన్నా చిన్న పిల్లలకు, పరుగున వెళ్ళి తమ తల్లిదం(డుల అక్కున చేరే పోటీని, కొంచెము పెద్దవారికి, పప్పు మరియు రజమా గింజలను వేరు చేసే పోటీని నిర్వహించారు. ఈ కొత్త తరహా పోటీల ఉత్సాహం కారణంగా పిల్లలు తమ తల్లిదం(డులు ఆ(శమానికి తప్పక వచ్చేలా చేయగలిగారు.

**అంతఃశోధన మరియు పర్యావలోకనము, ఇండోర్**

అంతఃశోధన మరియు మాస్టరుగారికి మానసికంగా దగ్గరయ్యే (ప్రయత్నంలో భాగంగా, 8 మంది అభ్యాసీలు డిసెంబర్ 18 నుండి 22 వరకు, 5 రోజులు ఆ(శమ (ప్రశాంత వాతావరణంలో గడిపారు.

(బ్రదర్ ఎన్.వి. దేశ్‌పాండే వీరిని ఉత్సాహపరుస్తూ (ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యాసీలను సాధన, పర్యావలోకనం, పుస్తకపఠనం, మెడిటేషన్ మరియు డైరీ రాయడం చేయమని కోరడం జరిగింది. అక్కడ (ప్రసంగములు మొదలైనవి ఉండవు. (ప్రతిరోజూ ఉదయం, సాయంకాలాలలో ఒక (ప్రిసెప్టరు వీరికి సిట్టింగ్స్ కొరకై అందుబాటులో ఉన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభ్యాసీలు నూతన ఉత్సాహాన్ని, అంతరంగపు (ప్రశాంతతను పొంది, తమ గమ్యాన్ని చేరుకోవాలనే దృఢ నిశ్చయంతో తిరిగి తమ దైనందిన జీవితాలలో (ప్రవేశించారు. (బ్రదర్ అవినాశ్ కార్‌మార్‌కర్ మరియు (బ్రదర్ రాజేష్ రేవార్కర్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం అత్యంత సఫలమైన కారణంగా జోనల్ పరిధిలో కూడా దీనిని నిర్వహించాలని నిర్ణయించారు.

**మహారాష్ట్ర యువ సమ్మేళనము, పూనే**



పూనే ఆ(శమంలో డిసెంబర్ 18-20 తేదీల మధ్య జరిగిన యువ సమ్మేళనంలో 47 మంది పాల్గొన్నారు.

ఇతర చర్చలపైనే గాకుండా వ్యక్తిగత సాధనపై కూడా దృష్టి సారించడం జరిగింది. (బ్రదర్ వైద్య స్వాగత (ప్రసంగం చేస్తూ, అధ్యాపకులను వారికి పరిచయం చేసారు. పాల్గొనే వారిని 8 (గూపులుగా విభజించి (ప్రతి (గూపు రాజయోగ సాధనలోని ఒక అంశాన్ని గురించి వివరిస్తూ తమను పరిచయం చేసుకోవాలని సూచించారు. సహజ మార్గ పద్ధతిలో ఆత్మ వికాసం, దైనందిన సాధన, (ప్రేమ, జాలి మరియు దయ, విశ్వాసము మరియు సాధన ద్వారా అంతఃశక్తిని పెంపొందించుకోవడం ఆశ మరియు ఆపేక్షల మధ్య తేడా, సచ్ఛీలత మరియు మార్పు, మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండటం మొదలైన అంశాలను చర్చించారు.

మరుసటి రోజు, సమతుల్య జీవనం, సమాజం పట్ల మన విధి, మాస్టరుగారితో మానసిక అనుబంధాన్ని కలుగచేసుకోవడం మరియు (ప్రభావవంతమైన భావవ్యక్తీకరణ అనే అంశాల గురించి చర్చించారు.

ఈ కార్యక్రమం ముగిసింది కానీ పాల్గొన్నవారిలో కొద్దిమందికి ఒక నూతన (ప్రారంభాన్ని ఇచ్చింది.

శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్
కాంతి కేంద్రం








## అలహాబాద్ ఆశ్రమము

అలహాబాద్ సెంటరు, 1965వ సం॥లో లాంఛనంగా ప్రారంభమైనది. ఈ సెంటర్‌కు శ్రీ ఎమ్.ఎల్. చతుర్వేది ప్రిసెప్టర్ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైనారు. ఈ సెంటర్ అప్పటినుండి 1994 వరకు ఆయన నివాసమునుండే తన కార్య కలాపాలను, ఆదివారం సత్సంగ్‌లను నిర్వహిస్తూ వచ్చింది.



అభ్యాసీలు స్థానికంగా నిధులను సేకరించి, అలహాబాద్ దగ్గర గల ముండేరా వద్ద 13 ఎకరాల స్థలం కొన్నారు. అందులో 4 ఎకరాల స్థలమును మిషను కొరకు కేటాయించారు. దానిని 13, ఏప్రిల్ 1994 నాడు రిజిస్ట్రేషన్ చేసి, మాస్టరు గారి ఆశీస్సులతో మొదటి సత్సంగాన్ని ఆదివారం 13, నవంబర్ 1994న నిర్వహించారు.



శ్రీ ఆర్.ఆర్.కె. త్రివేది గారి కృషి వలన, గౌరవనీయులైన ఉత్తర్‌ప్రదేశ్ గవర్నరు శ్రీ మోతీలాల్ వోరా గారు, మెడిటేషన్ హాల్ నిర్మాణం కొరకు మొదటి విడతగా 10 లక్షల రూపాయల ప్రభుత్వ విరాళంగా 27 ఫిబ్రవరి, 1996న మంజూరు చేసారు. ఆశ్రమ శంకుస్థాపన, శ్రీ మోతీలాల్ వోరా గారిచే, మాస్టరుగారి సమక్షంలో 9 మార్చి, 1996న జరిగింది. ఈ సందర్భంగా మాస్టరుగారు తన సందేశంలో హిమాలయాలలోని ఋషులు దివ్య ప్రేరణతో మన హృదయాల లోనికి సందేశాలను పంపుతారని, శ్రీ మోతీలాల్ వోరా గారు కూడా ఆ దివ్యప్రణాళికను అమలు పరుస్తున్నారని అన్నారు. ఉన్నత పదవులలో ఉన్నవారు తమ పలుకుబడిని ప్రజా సంక్షేమము మాత్రమే గాక, వారి ఆధ్యాత్మిక ఉన్నతికి గూడ ఉపయోగించాలని చెప్పారు. ఆ తరువాత ప్రభుత్వము నుండి అదనంగా మరో మూడు విరాళాలు మంజూరు అయ్యాయి.



మెడిటేషన్ హాలును మాస్టరుగారు 14 నవంబరు, 1997న ప్రారంభించారు. దీనిని 10,000 చ॥ అడుగుల గ్రౌండ్‌ఫ్లోర్‌తో, 2000 చ॥ అడుగుల వైశాల్యంగల రెండు బాల్కనీలతోను నిర్మించారు. మాస్టరుగారు తన సందేశంలో, ఇక్కడ తప్పక ఆశ్రమము వస్తుందని చెప్పారు. ఆశ్చర్యాన్ని కలిగిస్తూ వేగవంతమైన నిర్మాణ కార్యకలాపాలతో ఆశ్రమ నిర్మాణం పూర్తి కావడం అందరూ హృదయాలతో పని చేయడంతో సాధ్యం అయింది.

మాస్టరుగారు, మిషన్‌లో యువత మన సైన్యం, మన బలం అని, పెద్ద వారిలో లోపించిన ఒక రకమైన అత్యుత్సాహము వీరిలో ఉంటుందని వారన్నారు.



సోదరులు శ్రీ యు.యస్. బాజ్‌పాయ్ గారి నిరంతర కృషి వలన ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం, మాస్టరుగారి కాటేజి, లైబ్రరీ, రీడింగ్‌రూమ్, వంటగది, డైనింగ్ హాల్, డార్మిటరీ, టాయ్‌లెట్ బ్లాకు, రోడ్ల నిర్మాణం కొరకు అదనపు విరాళాలను మంజూరు చేసింది. ప్రభుత్వం నుండి అలహాబాద్ ఆశ్రమానికి ఆర్థిక మంజూరుల 80 లక్షలకు పైగా అందజేయబడ్డాయి. ఈ ఆశ్రమం మన దేశంలో ప్రభుత్వం నుండి అత్యంత అధికంగా నిధులు పొందిన మొదటి రామ చంద్ర మిషన్ ఆశ్రమం. ఇప్పుడు మాస్టరుగారి కాటేజ్ దగ్గర, వివిధరకాల పండ్లు, పూల మొక్కలు కల చిన్న తోటను పెంచుతున్నారు.

సకల సౌకర్యాలతో ఒక హెల్త్ సెంటర్ పనిచేయడం ద్వారా పరిసర ప్రాంతాలనుండి అధికసంఖ్యలో పేదవారికి మరియు రోగులకు అవసరమైన సేవలనందిస్తోంది.

సుమారు 400 మంది అభ్యాసీలు ఆదివారం సత్సంగ్ హాజరు అవుతున్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంకాలాలందు సత్సంగ్‌తో పాటు అనేక సాధనా కార్యక్రమాలు కూడా తరచుగా నిర్వ హిస్తున్నారు.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**

© 2009 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.